# ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతాం
- బిజెపి నాయకులు,రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు



**గోకవరం పెన్ పవర్ జనవరి 20:** పేదలకు సొంతింటి కలనెరవేర్చాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. తంటికొండ రోడ్డులోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంవద్ద సోమవారం సాయంత్రం కంబాల శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తరింప చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి అర్హులను గుర్తించి వారు దరఖాస్తు చేసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందేలా భారతీయ జనతా పార్టీ తరుపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రం నుండి వస్తున్న నిధులతో ప్రతీ గ్రామంలోనూ రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడానికి గ్రామస్థాయిలో బీజేపీ నాయకులు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అమిత్ షా ఆదేశాల మేరకు మూడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండే విధంగా అలాగే లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామసేన సభ్యులు వరసాల ప్రసాద్,ఇనకోటి దొర,మామిడి అయ్యప్ప, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ , కట్ట కళ్యాణ్ బీజేపీ మండల మాజీ అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, నాయకులు ఉంగరాల ఆదివిష్ణు రాయపాటి గోవింద్ బత్తుల నానాజీ డి నరసింహారావు, ఎం నాగేశ్వరరావు, రామకృష్ణ, సత్యనారాయణ, బలిజ బాబురావు, మంగరాతి పద్దరాజు ,ప్రసాద్ మందపాటి సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ..



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి20:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం అంటు వ్యాధులు మరియు సీజనల్ గా వచ్చే వ్యాధులు, మాదక ద్రవ్యాలు గురించి ఎనిమిక్ గా ఉన్న గర్భిణీ స్త్రీల గురించి ,హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్ మాట్లాడుతూ ఎప్పుడు జ్వరం వచ్చిన వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలి అని, లేదంటే తెల్లరక్త కణాలు లోపించి ప్రాణం పోవచ్చు అని తెలిపారు.ముఖ్యంగా మాదక ద్రవ్యాలు, గుట్కాలు, పాన్ పారక్లు, పొగాకు, తీసుకునే వారికీ నోటి క్యాన్సర్ వస్తుందని, ఇటువంటి అలవాట్లు లేకుండా ఉంటే కుటుంబాలు బాగుంటాయి అని అవగాహన కల్పించారు.ఇలా ఎక్కువ గా తీసుకునే వారిలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి అని హాస్పిటల్ సూపరింటెండెంట్ పండా. సతీష్ తెలిపారు .హాస్పిటల్ లొ ఇటు వంటి కార్యక్రమం లు జరగడం ద్వారా ప్రజలలో చైతన్య%శీ% వస్తుందని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగ్గంపేట అన్నా క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20**: స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈవారం కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు ఆరాధించే నాయకుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు పేదవాడు కడుపునిండా అన్నం తినాలి అనే ఆశయాన్ని నిజం చేస్తూ ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతల సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వ వీరబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి యస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, బూపాలపట్నం, ప్రసాద్ దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, యల్లవెల్లి సీఎం, దేగల సత్తిబాబు, నాగిరెడ్డి అనిల్, బొజ్జపు శ్రీను, పుర్రె వీరబాబు, తుమ్మల కిషోర్, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.

# వర్జీనియా పొగాకు రెల్పులు ప్రారంభం





**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 20:**మెట్ట ప్రాంతంలోని రైతాంగం దశాబ్దాల తరబడి పండించే పంట వర్జీనియా పొగాకు. అంతర్జాతీయ వాణిజ్య పంట అయినా ఈ పొగాకును గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, నల్లజర్ల తదితర మండలాలకు చెందిన రైతులు సాంప్రదాయబద్ధంగా సాగు చేస్తున్నారు. పసుపు బంగారంగా పిలవబడే ఈ పంట ఇటు రైతంగానికి, అటు ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని ఇస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పంటకాలం ఆరు నెలలు అయినప్పటికీ సంవత్సరం పొడవునా రైతాంగానికి మరియు వ్యవసాయ కూలీలకు చేతినిండా పని ఉంటుంది. గత ఏడాది పొగాకు ధర రైతులు ఆశించిన దానికంటే ఎక్కువగా ఉండడంతో ఈ ఏడాది రైతులు రెట్టించిన ఉత్సాహంతో పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. గత ఏడాది ధరలు చూసినా కొంతమంది రైతులు తమ భూమి యొక్క కవులు అమాంతంగా పెంచేశారు. ఎకరం 80 నుండి 85 వేల వరకు కౌలు అలాగే, బ్యారన్ లక్ష నుండి లక్షల 50 వేల రూపాయల వరకు అధిక ధర పలకడం విశేషం. అయితే ఈ ఏడాది ప్రారంభంలో వాతావరణం అనుకూలించక వర్షాలు కురిసి పంట కాస్త దెబ్బ తిన్నది. వాతావరణం కాస్త తేమగా ఉండడంతో తోటలు ఏపుగా పెరిగి చీడపీడలు వ్యాపించాయి. ట్రేలలో పెరిగిన మొక్కలకు మారుమచ్చ తెగులు సోకి ఏపుగా పెరిగిన మొక్కలు మృత్యువాత పడుతున్నాయి. కొందరు రైతులు అలా తెగులు బారిన పడిన తోటలను దున్నివేసి వాటి స్థానంలో మళ్లీ పొగాకు నాట్లు వేశారు. గతంలో అయితే డిసెంబర్ 25 తేదీల మధ్యలో తోటలు రెల్పుకు వచ్చేవి. ఈ ఏడాది వరుసగా వచ్చిన తుఫానుల కారణంగా పొగాకు నోట్లు వేయడం ఆలస్యం కావడంతో తోటలు పెరగడం ఆలస్యం అయ్యింది. దీనితో రెల్పులు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. పొగాకు పంటకు సంబంధించి నాట్లు వేసినప్పటి నుండి పెరిగే వరకు ఒక దశ, రెల్పులు అయ్యేవరకు రెండో దశ, గ్రేడింగ్ పనులకు సంబంధించి మూడవ దశ, అలా వివిధ రకాల పనులు ఈ పంటకు సంబంధించి ఉంటాయి. పొగాకుపంట వేసినది మొదలు రైతులు రేయింబవళు తేడా లేకుండా బిజీబిజీగా గడుపుతూ ఉంటారు. ఆగస్టు నెలలో పొగాకు అమ్మకాలు పూర్తయిన తర్వాత కాస్త ఖాళీ అయ్యి ఊపిరి పీల్చుకుంటారు. తరువాత కొద్ది రోజులకే పొగాకు నారుమడులు కట్టడం ప్రారంభిస్తారు. ఏది ఏమైనా పొగాకు పంట కారణంగా ఈ ప్రాంతంలోని అన్ని రకాల ప్రజానీకానికి ఆదాయం సమకూరుతుంది అనడంలో ఎటువంటి సందేహము లేదు.



# పోలవరం నిర్వాసితుల సమస్యలు రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ దృష్టికి.



**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి20:**దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన 44 గ్రామాలో పరిశీలనలో ఉన్న సుమారు 1200 అర్జీలు పరిశీలించి అర్హులుగా గుర్తించాలని గోకవరం మండలం గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలో దేవీపట్నం గ్రామానికి సంబంధించి 8 ఎకరాల 30 సెంట్లు తక్షణమే పరిష్కరించి నిర్వాసితులకు గృహ నిర్మాణం చేపట్టి విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన గిరిజనతర భూములకు నష్టపరిహారం

పునరాస కాలనీలో స్మశాన వాటికలు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ దృష్టికి దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆమెకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఆమె స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో దేవిపట్నం కొండమొదలు పూడిపల్లి గ్రామాల నిర్వాసితులు ఉన్నారు

# కామరాజుపేటలో పశుఆరోగ్య శిబిరం



**గోకవరం పెన్ పవర్ జనవరి 20 :** జాతీయ పశు వ్యాధి నివారణ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కామరాజుపేట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పశు వైద్యులు డాక్టర్ అనిత, డాక్టర్ కృష్ణవేణి లు పశు వులకు గర్భధారణ పరీక్షలు, నట్టలమందు ,ఇతర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పశుయజమానులకు అందజేశారు.పశు పోషకులకు శాస్త్రీయ పశుపోషణ విధానాలను తెలియజేశారు.పశువైద్యులు మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను ఈనెల 30వతేదీ వరకు రెండు వైద్యబృందాల ఆధ్వర్యంలో పది గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.21వతేదీన అచ్యుతాపురం గ్రామంలోను,22 న కృష్ణునిపాలెం,23 న గుమ్మళ్ళదొడ్డి,24 న తంటికొండ,25 న గంగంపాలెం,27న ఇటికాయలపల్లి,28న తిరుమలాయపాలెం,29న శివరామపట్నం,30వ తేదీన వెదురుపాక గ్రామంలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో మినీ గోకులం షెడ్లు నిర్మించుకునేందుకు రైతుల వద్దనుండి 200 దరఖాస్తులు రాగా వాటిని ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ కు అందజేశామని వాటిలో 25 షెడ్లకు అనుమతి రాగా ఇప్పటివరకు 19 షెడ్ల నిర్మాణం పూర్తయిందని మరో ఆరు షెడ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని డాక్టర్ అనిత, డాక్టర్ కృష్ణవేణి లు తెలిపారు.

# జగ్గంపేటలో సిమెంట్ రోడ్ల నిర్మాణం పరిశీలించిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేటలో వేగవంతంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్లను సోమవారం టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిపిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అటు అమరావతి నిర్మాణం ఇటు పోలవరం నిర్మాణం, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలతో ఇది మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఆరు మాసాలు పూర్తికాకుండానే కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. జగ్గంపేట శ్రీరామ్ నగర్, టవర్ కాలనీ, తదితర కాలనీలలో రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే రామకృష్ణ, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణదారులకు నోటీసులు


Ref.B/116 /2025,Dt. 17.01.2025. Tahsildar Office,Y.Ramavaram

EVICTION NOTICE UNDER SECTION 7 OF A.P.L.E. Act III OF 1905

To

1.Sri.kakarapalli Gangaratnam S/o Ramarao
Chavitidibbalu Village & Y.Ramavaram Mandal.

As per representation given by the Asst Executive Engineer, R & B Section, Rampachodavaram, Whereas You are reported to be in unauthorized occupation of the schedule below which is the property of Government. You are hereby given notice that if you desire, you may, before (07) days show cause either in person or in writing before me, why you should not be evicted from the Government Land and forfeiture of buildings, constructions and things deposited there in U/s 6 of the Act.

SCHEDULE

| Village | Sy.No. & Divn | Description of land | Entire Extent in Ac. | Occupied extent in Ac. | Nature of occupation |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| Chavitidibbalu | 68 | R& B Road | 1.21 | 0.02 | Vacant site |

Note: The copy of the said notice has to be issued to the encroachers of the said land by way of person or any authorized agent or sticks on the door of the residential house of the said person.

Subject to the outcome of the judgment pending if any.

TAHSILDAR
Y.RAMAVARAM

Copy to the Project Officer,ITDA, Rampachodavaram for favour of information.
Copy to the Sub Collector, Rampachodavaram for favour of information

**వై రామవరం, పెన్ పవర్, జనవరి 20 :** మండలంలోని చవిటి దిబ్బలు గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన పలువురికి మండల తహసిల్దార్ ద్వారా నోటీసులు అందాయని తెలిపారు.

చవిటి దిబ్బలలో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణ దారులకు, గ్రామకంఠం, ప్రభుత్వ స్థలం ఆక్రమణదారులకు నోటీసులు అందాయని తెలిపారు. ఆర్ అండ్ బి ఇ ఇ, రంపచోడవరం కంప్లైంట్ ఆధారంగా అక్రమ అక్రమణ దారులకు నోటీసులు ఇస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. నోటీసు అందిన ఏడు రోజులలో స్థలఆక్రమణలకు గల కారణాలను ఆధారాలతో నేరుగా గాని, లిఖితపూర్వకంగా కానీ సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. గ్రామంలో నోటీసులు అందుకున్న పలువురు ఏ సమయములో ఏమి జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు

# డ్రైన్ లో చెత్త చెదరాలు వేస్తే చర్యలు.

**కమీషనర్ టివి రంగారావు.**



**మండపేట. పెన్ పవర్.జనవరి 20 :**మండపేట పట్టణ పరిధిలో డ్రైన్ ల్లో చెత్త చెదరాలు వేస్తే చర్యలు తప్పవని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు.మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు సోమవారం ఉదయం వార్డులలో శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా గాంధీనగర్, చిన్న మసీదు బీరువాల వీధిలో పర్యటించారు. ఈ పర్యవేక్షణ సమయంలో గాంధీనగర్ చిన్న మసీదు దగ్గరలో గల కిరణా షాపు ఇంటి ముందర డ్రైనేజీలో చెత్తను వేయడం గమనించి ఆ కిరణా షాపు యజమానికి రూ.300/-లు జరిమానా విధించారు. బీరువాల వీధిలో గల పాత పెంకుటిల్లు స్థల యజమాని ఆ ఇంటిని కూల్చి వేసిన వేస్ట్ తో డ్రైనేజీ పూడ్చివేసినందున ఆ డ్రైనేజీ బ్లాక్ అయి మురుగునీరు పారకుండా నిలిచిపోవడం గమనించిన కమీషనరు వ ఆ స్థల యజమాని కి రూ.700/-లు ఫైన్ వేశారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఇకపై డ్రైనేజీ లో ఎటువంటి చెత్త వేస్ట్ పడవేసి డ్రైనేజీ బ్లాక్ చేస్తే మరింత ఎక్కువ పెనాలిటిలు విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్ ఛార్జ్ ముత్యాల సత్తిరాజు, సానిటరీ సెక్రటరీ లు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గోకులాలకు నిధుల లేమితో పాడి రైతు సతమతం



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 20:**పాడి పరిశ్రమ అభివృద్ధి రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన మినీ గోకులం పథకం అటకెక్కింది. సీతానగరం మండలంలో పలు గ్రామాల్లో సొంత నిధులతో మినీ గో కులాలు నిర్మాణం చేపట్టిన పలువురు పాడి రైతులు బిల్లులు పడ లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వివరాల్లోకి వెళితే మండలానికి 38 గోకులాలు కేటాయించగా 23 గోకులాలు నిర్మాణం దశలో ఉన్నాయి, పూర్తి అయిన గోకులాల షెడ్ల నిర్మాణాలకు నెలలు గడుస్తున్న సొమ్ములు నోచుకోలేదు అప్పులు చేసి షెడ్ల నిర్మాణం జరుపుకున్నామని. పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధను అర్థం చేసుకొని సొమ్ములు అందించాలని పాడి రైతులు కోరుతున్నారు,

# రహదారి భద్రత...జీవితానికి రక్షణ





**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20 :** రహదారుల భద్రతే జీవితాలకు రక్షణగా నిలుస్తుందని కాకినాడ ఆర్టీవో శివారెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని సైరస్ ఇండస్ట్రీస్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్టీవో శివారెడ్డి, సైరస్ ఇండస్ట్రీస్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దాపురం మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ కె. ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డ్రైవర్లను ఉద్దేశించి ఆర్టీవో మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ ఫిబ్రవరి నెల 15వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసరమని, ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. జిల్లాలోని రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించడంతో పాటు భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ కళాజ్యోతి, డాక్టర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి- కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 20 :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 25కిపైగా సమస్యలపై అర్జీలు అందాయి.వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి..





**అడ్డతీగల ,పెన్ పవర్, జనవరి20:** స్థానిక మండల కేంద్రంలో గల గురుకులం పాఠశాలకు వెళ్లే రహదారిలో పుడిగి. మాణిక్యం చెందిన ,తాటాకు ఇల్లు కరెంట్ షార్ట్ కట్ అయ్యి ఇల్లు దగ్ధమైపోయిందని మాణిక్యం తెలిపారు. రెక్కాడితేనేగాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో, ఉదయాన్నే పిల్లలు ముగ్గురిని ఇంటి దగ్గర ఉంచి, భార్యాభర్తలు ఇద్దరు కూలి పనికి వెళ్లడం జరిగింది, సుమారు 11 గంటల ప్రాంతంలో ఇల్లు కాలిపోతుంది అని తెలియడంతో ఇంటికి వచ్చేసరికి చుట్టుపక్కల వారు ఇంటిలో ఉన్న సామాన్లను తీసి మంటలను ఆర్పడం జరిగిందని మాణిక్యం అతని భార్య గౌరీ తెలిపారు. ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లినట్టు వివరించారు, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కరించాలి



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని పెద్దాపురం ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి. మాధవరావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరావృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొక్క వెర్రియ్య మృతి



**కొత్తపేట, పెన్ పవర్ జనవరి20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట మండలం కండ్రిగ గ్రామ వాస్తవ్యులు, అవిడి విశాల సహకార పరపతి సంఘం కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు, కాన్సీరామ్ నాయకత్వంలో ఆయన ప్రియ శిష్యుడుగా గతంలో బి.ఎస్.పి పార్టీ దరుపున కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గా పోటీ చేసిన బి.సినాయకుడు బొక్క వెర్రియ్య ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు.ఆయనకు ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. సుమారుగా ఐదు నెలల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను మెరుగైన చికిత్స కోసం వారంరోజులు క్రితం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఒక ప్రముఖ హాస్పిటల్ లో జాయిన్ చేసి వైద్యచికిత్స అందిస్తున్నారు.చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన బంధువులు సోమవారం ఆయన పార్థీవదేహాన్ని హైదరాబాద్ నుండి తన స్వగృహానికి తీసుకొచ్చి సోమవారం కొత్తపాలెం స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఆయన అంతిమయాత్రలో స్థానిక ప్రముఖ రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు,పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధార్ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20 :** మండల పరిధిలో పలు గ్రామాల్లో 0-6 సంవత్సరాల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఎంపీడీవో డి. శ్రీలలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ డేటా ప్రకారం మండల పరిధిలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 1761 మంది ఉన్నారన్నారు. వీరికి నూతన ఆధార్ నమోదు నిమిత్తం ఈనెల 21 నుంచి 24 వరకు జె. తిమ్మాపురం, కట్టమూరు, కాండ్రకోట, దివిలి, రాయభూపాలపట్నం, ఆనూరు, కొండపల్లి గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మరింత సమాచారం కోసం సంబంధిత గ్రామాల్లో గల సచివాలయాలను సంప్రదించి ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా డివిజన్ స్థాయి అధికారులు కృషి చేయాలి

-కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 19:** అర్జీదారులు వ్యయ ప్రయాసలుపడి ఆర్డీఓ కార్యాలయం వరకు రానవసరం లేదని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ - మీ కోసం వేదికలో వచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలు సమర్పించుకోవచ్చని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు డివిజన్ పరిధిలోని ప్రతి మండల తాహసిల్దార్ కార్యాలయాల్లో అందరూ మండల స్థాయి అధికారులు ఒక్క చోట ఉండి ప్రజలను నుంచి అర్జీలను స్వీకరిస్తారని, అక్కడ అందచేయాలని రెవిన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు.
పిజిఆర్ఎస్ - మీ కోసం ద్వారా ప్రజల నుంచి ఈ రోజు 9 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్దీత కాలవ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి తగిన సత్వర న్యాయం చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు సూచించారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి వారు సంతృప్తి చెందేలా అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ మార్గ వివాదస్థలం పరిశీలన



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 20:** మండలంలోని చెముడులంక శ్రీనివాసనగర్ మార్గ వివాద స్థలంపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఎంపీడీవో ఇంచార్జ్ డిఎల్పిఓ ఏ.రాజు సోమవారం సంఘటన వద్ద స్థితిగతులను పరిశీలించారు. పరిశీలన అనంతరం ఉభయపక్షాల వారితో చర్చలు జరిపారు. మంగళవారం కార్యాలయం వద్దకు ఇరువర్గాలవారని హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు సిహెచ్.సుభాష్, గణేష్, డిజిటల్ అసిస్టెంట్ పట్టాభి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రాంబాబు,లంకలపల్లి ఆంజనేయులు,అడబాల వీర్రాజు, స్థానికులు పాల్గొన్నారు.

### కె.జగన్నాథపురం లో కూటమి ఫ్లెక్సీ ధ్వంసం




**అమలాపురం రూరల్, పెన్ పవర్, 20:** అయినవిల్లి మండలం కె.జగన్నాథపురం గ్రామంలో ఫ్లెక్సీ ధ్వంసం సోమవారం కలకలం రేపింది. గ్రామ సచివాలయం ఎదురుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్డీయే కూటమి నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లా చినబాబు అయినవిల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తానని తెలిపారు.

## భిన్నత్వంలో ఏకత్వం ఉరుస్ షరీఫ్ గంధోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20 :** మత సామరస్యానికి ప్రత్యేకగా, భిన్నత్వంలో ఏకత్వంగా ఉరుస్ షరీఫ్ గంధోత్సవం నిలుస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం పెద్దాపురం పట్టణ శివారున గల హజరత్ షేక్ మదీనాపాచ్చా ఔలియా మరియు షా రహమతుల్లా ఔలియా వార్ల గంధోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం ముస్లిం అంజుమన్ వ్యవస్థాపకుడు స్వర్గీయ యం.ఎ.సత్తార్ ఇంటి వద్ద నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరి దర్గాకు చేరుకుంది. రాత్రి హైదరాబాద్ వారిచే ప్రత్యేకంగా తయారు చేసిన పచ్చటి వస్త్రాన్ని బాబా వారికి అలంకరించి ఖురాన్ పఠనంతో గంధాన్ని బాబా సమాధికి పూసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప, తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ హిందువులకు తొమ్మిది మూరల నవాబుగా ముస్లింలకు నౌగజ్ వలి బాబాగా ఈ దర్గా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ ఉరుస్ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి బాబాను దర్శించుకొని కోర్కెలు నెరవేరాలని కోరుకుంటారన్నారు. 350 సంవత్సరాల చరిత్ర కల్గిన ఈ దర్గాకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి బాబా ఆశీస్సులు అందుకుంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎమ్.డి. లాయక్ అలీ, హాజి షేక్ బాబూలాల్, ఎమ్.డి. ఆషిక్ అలీ, ఎస్.ఎ. రజాఖ్ (రాజా), సయ్యద్ కరీం జానీ %ఴ% బ్రదర్స్, షేక్ గౌస్, షేక్ రఫీ, షేక్ బాబ్జీ, హెచ్.ఎ. జలీల్, షబ్బీర్ హుస్సేన్, ఎమ్.డి. రిజ్వాన్, ఎమ్.డి. ఇర్షాద్ అలీ, జాకీర్ హుస్సేన్ %ఴ% బ్రదర్స్, షేక్ సుభానీ, రఫీ, షఫీ, షేక్ కస్మూరి, ఎమ్.డి. అలీసుభాన్, ఎమ్.డి. ఫక్రుద్దీన్, ఎమ్.డి. జియావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## యువతి ఆత్మహత్య కేసులో ముద్దాయికి జైలుశిక్ష

**గోకవరం పెన్ పవర్ జనవరి 20 :** యువతి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రేరేపించి ఆమె చనిపోవడానికి కారణమైన కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి కోర్టు జైలు శిక్ష విధించింది.వివరాలు ఇలా ఉన్నాయి.2015 సంవత్సరంలో గోకవరం గ్రామానికి చెందిన పిల్లి ఆనంద్ అదే గ్రామానికే చెందిన స్వాతి అనే యువతిని ప్రేమిస్తున్నానంటూ శారీరకంగా వేధిస్తూ ఇబ్బంది పెట్టి ఆమె ఆత్మహత్యకు ప్రేరేపించి చనిపోవడానికి కారణమయ్యాడు.అప్పటి ఎస్సై ఆర్ శివాజీ కేసునమోదు చేయగా డీఎస్పీ ప్రసన్న కుమార్ ముద్దాయి ఆనంద్ ను అరెస్టు చేశారు.రాజమహేంద్రవరం అదనపు జిల్లా సెషన్స్ కం ఎస్సీ ఎస్టీ కోర్టులో సాక్షులను విచారించిన జడ్జి ఆర్ శ్రీలత నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఐదేళ్ల జైలుశిక్ష,22 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అప్పటి అడిషనల్ స్పెషల్ ప్రాసిక్యూటర్ జి వెంకటరత్నం,ఇప్పటి అడిషనల్ స్పెషల్ ప్రాసిక్యూటర్ కె రాధాకృష్ణ రాజు బలమైనవాదనలు వినిపించారు.ముద్దాయికి శిక్ష పడేలా సరైన సమయంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టిన సిఐ సత్యకిషోర్, ఎస్సై పవన్ కుమార్ లను డీఎస్పీ శ్రీకాంత్ అభినందించారు.

